

నాలుగు గేట్లు ఎత్తివేత

శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం పెరగడంతో నాలుగు క్రస్టుగేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. -8లో ▸

గరిష్టం/కనిష్టం
29.5 /21.7

వాతావరణం

ఆకాశం రోజంతా మేఘావృతమై ఉంటుంది. జిల్లావ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.



త్రివర్ణ పూలతో వాసవీమాత

జడ్చర్ల పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా వాసవీమాతను త్రివర్ణ రంగు పూలతో అలంకరించడం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

- జడ్చర్ల టౌన్



గాజులతో అలంకరణ

జిల్లాకేంద్రం బ్రాహ్మణవాడిలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మ వారిని గాజులతో విశేషంగా అలంకరించారు. సాయంత్రం దాదాపు 150 మంది మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.

- స్టేషన్ మహబూబ్‌నగర్

సస్యశ్యామలంగా మారుస్తాం



"రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా.. గత పాలకులు చేసిన పాపాలు శాపాలై వెంటాడుతున్నా.. రైతులకు రుణ విముక్తి చేసి దేశంలో అత్యధిక పంట పండించే దిశగా ప్రోత్సహించాం. రాబోయే రోజుల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడానికి పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యంగా నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నాం. కృష్ణా జలాల వాటా సాధనలో ఎక్కడా రాజీపడటం లేదు."

- జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి



సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ అరుణ, కలెక్టర్ విజయేందిర, ఎస్పీ జానకి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, నర్సింహారెడ్డి

పాలమూరు: ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉన్న రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం జూలై 14 నుంచి శ్రీకారం చుట్టిందని.. ప్రజాప్రభుత్వం వల్లే పదేళ్ల తర్వాత ఇది సాధ్యమైందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి సస్యశ్యామలంగా మారుస్తామని తెలిపారు. 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జిల్లాకేంద్రంలోని పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకిలతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.13 వేల కోట్ల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. 25.33 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణ మాఫీ చేసి దేశంలోనే ఏకైక రాష్ట్రంగా నిలిచిందన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించామని, 70,11,184 మంది రైతుల ఖాతాలో రూ.9 వేల కోట్లు జమ చేశామన్నారు. ఇక 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, సన్నాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నారు. 29 లక్షల మోటార్లకు ఉచిత విద్యుత్ ఇస్తూ ఇందుకోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్ సంస్థలకు చెల్లించినట్లు వెల్లడించారు.

■ జిల్లాలో మహాలక్ష్మీ పథకం ద్వారా ఇప్పటివరకు 2.28 కోట్ల మంది మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించామని, దీని కోసం ప్రభుత్వం రూ.106 కోట్లు ఖర్చు చేసిందన్నారు. 1,02,658 మంది వినియోగదారులకు 3.85 లక్షల గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసి.. రూ.11 కోట్ల సబ్సిడీ అందించినట్లు పేర్కొన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా జీరో కరెంట్ బిల్లుల కింద జిల్లాలో 1,32,144 కుటుంబాలకు రూ.54 కోట్ల సబ్సిడీలను అందజేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 11,035 ఇందిరమ్మ ఇళ్లను రూ.552 కోట్ల అంచన వ్యయంతో మంజూరు చేశామని, ఇందులో 6,568 ఇళ్ల పనులు ప్రారంభించినట్లు వెల్లడించారు. వాటిలో 2,052 ఇళ్లు బేస్మెంట్, 292 గోడల వరకు, 123 బెస్మెంట్, 292 గోడల వరకు, 123 ఆర్‌సీసీ స్లాబుల వరకు పూర్తి చేశామన్నారు. ప్రభుత్వం నుంచి 1,502 ఇళ్లకు రూ.17కోట్ల నిధులు విడుదల అయినట్లు తెలిపారు.

పిల్లలమర్రికి రూ.5 కోట్లు మంజూరు

'జిల్లాలో వనమహోత్సవం కింద అన్ని ప్రభుత్వ శాఖలు కలిపి ఇప్పటి వరకు 40 లక్షల మొక్కలు నాటారు. పిల్లలమర్రి ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మార్చడానికి రూ.5 కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది. ఎక్సైజ్ శాఖ ద్వారా జిల్లాలో 8,600 ఈత మొక్కలు నాటించాం. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ కింద రూ.37.87 కోట్లు మంజూరు కాగా పనులు పురోగతిలో ఉన్నాయి. పట్టణంలో రూ.6 కోట్ల నిధులతో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు కోసం మూడుచోట్ల పనులు ప్రతిపాదించాం. ఐదు ప్రాంతాల్లో రూ.36 లక్షలతో పార్క్‌ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.' అని జూపల్లి వివరించారు.



స్వాతంత్య్ర వేడుకల్లో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

- కృష్ణా జలాల వాటా సాధనలో రాజీ ఉండదు
- రుణాల నుంచి రైతులకు విముక్తి కల్పించాం
- 1,32,144 కుటుంబాలకు జీరో కరెంట్ బిల్లు
- జిల్లాకు 11,035 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- 21, 318 నూతన రేషన్‌కార్డు లిచ్చాం



జాతీయజెండాకు సెల్యూట్ చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

రూ.597 కోట్ల రుణమాఫీ

'జిల్లాలో రైతు భరోసా కింద యాసంగిలో 1,88,836 మంది రైతులకు రూ.161 కోట్లు, వానాకాలం 2,14,929 మంది రైతులకు రూ.243 కోట్లను ఖాతాల్లో జమ చేశాం. రైతు భీమా కింద 876 రైతుల నామినీ ఖాతాల్లో రూ.44 కోట్ల జమ చేశాం. ఇక జిల్లాలో 76,385 మంది రైతులకు రూ.597 కోట్ల పంటల రుణమాఫీ చేశాం. జిల్లాలో ఆరు కేజీల చొప్పున 2,52,191 కార్డులకు 5,612 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేశాం. 21,318 కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయడంతో పాటు 53,925 కార్డుల్లో 91,040 కుటుంబసభ్యులను చేర్చాం. జిల్లాలో 189 వరి కొనుగోలు కేంద్రాల ద్వారా 32,099 మంది రైతుల నుంచి 1,61,746 మెట్రిక్ టన్నుల వరిధ్యానం కొనుగోలు చేసి వారి ఖాతాలో రూ.375.25 కోట్లు జమ చేశాం.' అని మంత్రి వెల్లడించారు.

మహిళ సంఘాలకు రూ.386 కోట్లు..

'2024-25 ఏడాదికి ప్రభుత్వం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5.67 కోట్లు జిల్లాలోని 423 గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమ చేశాం. 4,368 మహిళ సంఘాలకు రూ.386 కోట్ల రుణాలు మంజూరు చేశాం. ఇప్పటివరకు 901 సంఘాలకు రూ.89 కోట్ల మంజూరు చేశాం. స్త్రీనిధి ద్వారా ఈ ఏడాది 461 సంఘాలకు రూ.12 కోట్ల రుణాలు ఇవ్వనున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాల మౌలిక వసతుల కల్పనలో భాగంగా 642 పాఠశాలలో పనులు పూర్తి చేశాం. మధ్యాహ్నం భోజనం కింద 805 పాఠశాలలో 57,195 మంది విద్యార్థులు లబ్ధిపొందగా.. దీనికోసం ప్రభుత్వం రూ.2 కోట్ల నిధులు కేటాయించింది. జిల్లాలో 6,76,242 పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ బుక్స్ విద్యార్థులకు పంపిణీ చేశాం. జిల్లాలో ఆరోగ్య శ్రీ ద్వారా 17,827 మంది రోగులకు ప్రభుత్వం రూ.51 కోట్లు ఖర్చు చేశాం.' అని పేర్కొన్నారు.

■ జిల్లాలో కల్యాణలక్ష్మి కింద 2,962 మందికి రూ.30 కోట్లు, షాదీ ముబారక్ కింద 665 మందికి రూ.7 కోట్ల ఆర్థిక సహాయం అందజేశామన్నారు. 993 చెరువులలో 94 లక్షల చేప పిల్లలను వదిలామని చెప్పారు. రూ.30 కోట్లతో రంగారెడ్డి గూడ నుంచి రాజాపూర్ వరకు డబుల్ లైన్ రోడ్డుగా విస్తరిస్తున్నామని, రూ.20 కోట్లతో నవాబుపేట-తిర్మాలాపూర్ డబుల్ రోడ్‌గా మారుస్తున్నట్లు తెలిపారు.

న్యూస్‌రీల్

కోయిల్‌సాగర్ ఒక గేటు నుంచి నీటి విడుదల



దేవరకద్ర: కోయిల్‌సాగర్ ప్రాజెక్టు ఒక గేటును ఎత్తి 780 క్యూసెక్కుల నీటిని వాగులోకి వదులుతున్నారు. గురువారం వరద ప్రవాహం ఎక్కువ రావడం వల్ల ఐదు గేట్లను తెరువగా.. శుక్రవారం ప్రవాహం తగ్గడంతో నాలుగు గేట్లు మూసివేశారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 32.6 అడుగులు కాగా.. ప్రస్తుతం 31 అడుగుల వద్ద 2.2 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

ఉధృతంగా దుందుభీ.. కొట్టుకుపోయిన చెక్‌డ్యామ్

జడ్చర్ల: నెక్కొండ గ్రామం దుందుభీ నదిపై నిర్మించిన చెక్ డ్యామ్ నీటి ప్రవాహవేగానికి కొంత మేరకు కొట్టుకుపోయింది. ఇటీవల వాగు ప్రవాహం ఉధృతి కారణంగా చెక్‌డ్యామ్ ముందు భాగం ప్లాట్‌ఫామ్ కొట్టుకుపోయింది. తాజాగా చెక్‌డ్యాం ఎత్తులోని కొంత భాగం కొట్టుకు పోవడంతో చెక్‌డ్యామ్‌లో నిల్వ ఉన్న నీరు దిగువకు వెళ్లిపోయింది. నిర్మాణ సమయంలో నాణ్యతగా పనులు చేపట్టకపోవడంతోనే చెక్‌డ్యామ్ దెబ్బతిందని గ్రామస్తులు తెలిపారు. దీనిపై విచారించి నాణ్యతగా మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.



అట్టహాసంగా వేడుకలు



జిల్లా పరేడ్ మైదానంలో నృత్యం చేస్తున్న విద్యార్థులు



- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ప్రభుత్వ పథకాలపై ప్రత్యేక శకటాలు
- స్వాతంత్య్ర సమరయోధులకు సన్మానం

మహబూబ్‌నగర్ క్రైం: 79వ స్వాతంత్య్ర వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. జిల్లా పరేడ్ మైదానంలో శుక్రవారం జాతీయజెండా ఎగుర వేసిన అనంతరం పరేడ్ కమాండర్ ఆర్‌ఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో పోలీసుల బలగాలు మైదానంలో కవాత్తు నిర్వహించి మంత్రి జూపల్లి కృష్ణారావుకి గౌరవ వందనం సమర్పించారు. స్వాతంత్య్ర సమరయోధులు, వారి కుటుంబసభ్యులను ఘనంగా సన్మానించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. భారత్ స్కౌట్స్‌అండ్ గైడ్స్ నుంచి 50 మందితో ప్రత్యేక పాటకు నృత్యం నిర్వహించారు. వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ పథకాలపై వివిధ శాఖ ఆధ్వర్యంలో శకటాల ప్రదర్శన నిర్వహించారు. ఇందులో తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ మొదటి స్థానం, వైద్యారోగ్య శాఖ రెండో స్థానం, అటవీశాఖ మూడో స్థానంలో నిలిచాయి. పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్‌ను మంత్రితో పాటు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ విజయేందిర, ఎస్పీలు పరిశీలించారు. మహిళ సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద రూ.10. 50లక్షల చెక్కులను, స్త్రీనిధి కింద రూ.11.75కోట్ల చెక్కులను మహిళ సంఘాలకు అందించారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేసుకుంటున్న లబ్ధిదారులకు రూ.20 కోట్ల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఆయా కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, గ్రంథాల సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ఏఎస్పీలు ఎన్‌బీ రత్నం, సురేష్‌కుమార్, జైలు సూపరింటెండెంట్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



మొదటి బహుమతి సాధించిన గృహనిర్మాణ శాఖ శకటం



రెండో బహుమతి సాధించిన వైద్య ఆరోగ్యశాఖ శకటం

రేపు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ జట్టు ఎంపిక

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లాకేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీలో ఈనెల 30, 31 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి అంతర్‌జిల్లాల అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే జిల్లాస్థాయి (అండర్-14, 16, 18, 20ఏళ్లలోపు) బాల బాలికలు ఎంపికలను ఈనెల 17వ తేదీన జిల్లా కేంద్రంలోని మెయిన్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి జి.శరత్‌చంద్ర శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.. ఉదయం 9 గంటలకు అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహిస్తామని, ఆసక్తి గల క్రీడాకారులు ఎస్ఎస్‌సీ మెమో, తహసీల్దార్ ద్వారా కుల ధ్రువపత్రం, జనన ధ్రువపత్రాలతో అథ్లెటిక్స్ కోచ్ సునీల్‌కుమార్‌కు రిపోర్ట్ చేయాలని కోరారు. మిగతా వివరాల కోసం 94406 56162, 98497 06360 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

వానొస్తే.. ముప్పు తప్పదా..!

- రాత్రిళ్లు జాగరణ చేయాల్సిందే
- జడ్చర్లలో ముంపు నివారణకు చర్యలేవి?

జడ్చర్ల టౌన్: వానొచ్చిందంటే చాలు కాలనీలు జలమయమై ఇళ్లు ముంపునకు గురవుతున్నాయి. ఏ నిమిషంలో ఎటువైపు నుంచి నీళ్లు వస్తాయో తెలియక జనం రాత్రిళ్లు జాగరణ చేసే పరిస్థితి. వరద ముంపు నివారణ చర్యలు చేపట్టేందుకు భారీగా నిధులు మంజూరు చేస్తున్నామని అధికారులు, పాలకులు చెబుతున్నప్పటికీ ఇప్పటికీ పనులు ప్రారంభించిన దాఖలు లేవు. బుధ, గురువారం కురిసిన భారీ వర్షానికి ప్రజలు వణికిపోయారు. ముఖ్యంగా 44వ నంబరు జాతీయరహదారిపై కావేరమ్మపేట వద్ద ఉన్న నల్లచెరువు అలుగు పారి సర్వీస్ రోడ్డు చెరువులా మారింది. దాచని వెంకట్‌రెడ్డినగర్, రాఘవేంద్రనగర్ పూర్తిగా నీటిలో మునిగిపోయాయి. నల్లకుంట నుంచి వచ్చే వరద ప్రధాన రోడ్డుపై రెండు రోజులు కొనసాగింది.



చెరువులా మారిన 44వ నంబరు జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు (ఫైల్)

ప్రతిసారి ఇబ్బందే..



భారీ వర్షాలు వచ్చిన ప్రతి సారి నల్లచెరువు అలుగు పారటం, ఆ వర్షపు నీరంతా నిల్వ ఉండడంతో దాచని వెంకట్‌రెడ్డినగర్, రాఘవేంద్ర నగర్‌లో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే ఇబ్బంది. వరదనీరు సాఫీగా వెళ్లేందుకు కాల్వ నిర్మించినా.. సమస్య తీరడం లేదు.

- రాఘవేంద్రశర్మ, న్యాయవాది, జడ్చర్ల

వర్షం వస్తే భయమే..



వర్షం వస్తే వరద నీరు కాలనీలోకి వస్తుందనే భయం ఉంటుంది. ఊరచెరువు నిండి అలుగు పారడం, అలుగు తెగ్గొట్టడం వల్ల అర్ధరాత్రి నుంచి కాలనీ రోడ్లన్నీ చెరువుల్లా మారిపోయాయి. తెల్లారేసరికి కొంత ఉధృతి తగ్గినా మరోమారు ఇలా కాకుండా చర్యలు తీసుకోవాలి.

- శారద, పద్మావతి కాలనీ, బాదేపల్లి

రాత్రంతా జాగరణే..



మా ప్రాంతంలోని అన్ని ఇళ్లల్లోకి నీరు చేరింది. మధ్య రాత్రి నుంచి ఇంటి లోపలకు వచ్చిన నీటిని తోడుకుంటూ జాగరణ చేశాం. ఇప్పటికైనా పెద్ద కాల్వలు నిర్మించి, సమస్యను పరిష్కరించాలి.

- సీనం శ్రీదేవి, శ్రీరాంనగర్, బాదేపల్లి.

నెలాఖరు నుంచే

మున్సిపాలిటీ పరిధిలో వరద ముంపు నివారణ చర్యల్లో భాగంగా టీయూఎఫ్ఐడీసీ ద్వారా రెండు విడతలుగా రూ.17 కోట్లు విడుదల య్యాయి. మొదటి విడతలోని రూ.14 కోట్ల పనులకు టెండరు ప్రక్రియ పూర్తయ్యింది. సింగిల్ టెండర్ కారణంగా ఆలస్యమైంది. ఆ ప్రక్రియ ఇటీవల పూర్తయింది. అదే విధంగా రెండో విడతలో వచ్చిన రూ.3 కోట్లు టెండరు ప్రక్రియలో ఉంది. అన్ని పనులు ఈ నెలాఖరు నుంచి ప్రారంభం అవుతాయి. వచ్చే ఏడాది మున్సిపాలిటీలో ముంపు బాధ ఉండదు.

- జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, ఎమ్మెల్యే, జడ్చర్ల

ఉప్పొంగిన దేశభక్తి


మహబూబ్‌నగర్‌లో జాతీయ గీతానికి విద్యార్థినుల నృత్యప్రదర్శన


వనపర్తిలో గిరిజన వేషధారణలో విద్యార్థినుల నృత్యం


అయిజలో ఆపరేషన్ సిందూర్‌ను ప్రతిబింబిస్తూ..



ఉమ్మడి జిల్లావ్యాప్తంగా శుక్రవారం స్వాతంత్య్ర వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం సాయుధ బలగాల కవాతు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తి, సందేశాత్మక గీతాలకు విద్యార్థులు తమ నృత్యాలతో అలరించారు. మరికొందరు వివిధ విన్యాసాలతో ఆకట్టుకున్నారు. నృత్యప్రదర్శనలో చక్కటి ప్రతిభకనబరిచిన విద్యార్థులకు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు.

\- సాక్షి నెట్‌వర్క్



గద్వాలలో జాతీయ పతాకం చేతబూని..


మహబూబ్‌నగర్‌లో సాయుధ బలగాల కవాతు


మహబూబ్‌నగర్‌లో స్వాతంత్య్ర సమరయోధులను సన్మానిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణ


నారాయణపేటలో చేపతో మంత్రి వాకిటి శ్రీహరి


నాగర్‌కర్నూల్‌లో తాడూరు జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థుల ప్రదర్శన

సేవలకు ప్రశంసలు

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ ప్రతిభ చూపిన ఉద్యోగులు, అధికారులను మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ విజయేందిర, ఎస్పీ జానకి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ప్రశంసించారు. పరేడ్ మైదానంలో జరిగిన వేడుకల్లో వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు.


మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న డీపీఈఓ సుధాకర్


డీఆర్‌డీఏ శాఖ


ఫారెస్ట్ అధికారులు


జిల్లా పరిషత్ అధికారులు


జిల్లా పౌర సరఫరాలశాఖ


సువర్ణరాజ్ కలెక్టరేట్ ఏఓ | శ్రీకాంత్ డీపీఆర్‌ఓ ఫొటోగ్రాఫర్ | కేశవులు కెమెరామాన్


శ్రవణ్ కలెక్టర్ గన్‌మాన్ | బాలరాజ్ ఈజీ ఎంఎం జాబ్స్ | వైద్యం భాస్కర్ హౌసింగ్ శాఖ పీడీ


పాల్, సహకార అధికారి ట్రైటర్స్ | మధుసూదన్ గౌడ్ పశుసంవర్థక ఏడీ | శంకరాచారి మైనార్టీ సంక్షేమ అధికారి


జిల్లా పంచాయతీ రాజ్ శాఖ


విద్యుత్ శాఖ ఉద్యోగులు


మున్సిపాలిటీ అధికారులు


రాష్ట్ర పోలీస్ ఉత్తమ సేవ పతకం అందుకుంటున్న ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్‌కుమార్ | టూటౌన్ సీఐ ఇజాజుద్దీన్ | ఉమెన్ పీఎస్‌సీఐ శ్రీనివాస్ | రమేష్, జడ్చర్ల డీటీసీ ఆర్‌ఐ | వన్‌టౌన్ ఎస్‌ఐ శీనయ్య | కోయిలకొండ ఎస్‌ఐ తిరుపతి | సైబర్ క్రైం ఎస్‌ఐ శ్రావణీకుమార్ | ఎస్‌బీ ఎస్‌ఐ శీవయ్య | డీటీసీ జడ్చర్ల ఎస్‌ఐ నజీముద్దీన్ ఖాద్రీ | ఎన్ వెంకటేష్, టూటౌన్ ఏఎస్‌ఐ | రామేశ్వర్‌రెడ్డి, ఏఎస్‌ఐ | జనార్దన్‌గౌడ్, ఏఎస్‌ఐ | గులాం యాసిన్ ఖాన్, ఏఎస్‌ఐ | రాములు, ఆర్‌ఎస్‌ఐ | యాదయ్య, ఏఎస్‌ఐ ట్రాఫిక్ | యాదగిరయ్య, ఏఆర్‌ఎస్‌ఐ


రమేష్, హెడ్‌కానిస్టేబుల్ | యాదయ్య, హెడ్‌కానిస్టేబుల్ | ఆంజనేయులు, ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ | తిరుపతయ్య, ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ | రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ | రాజశేఖర్, హెడ్‌కానిస్టేబుల్ | ఎండీ ఫహీం | ఆంజనేయులు ఏఆర్ కానిస్టేబుల్ | జనార్దన్, కానిస్టేబుల్ | రవి ఐటీ కోర్ టీం | రాములు, హెడ్‌కానిస్టేబుల్ | శ్రీకాంత్, కానిస్టేబుల్ | ప్రసాద్, కానిస్టేబుల్ | రవిశంకర్, జూనియర్ డీపీఓ | శ్రీనివాస్ | యూసుఫ్ | ఏజాజ్ | నర్సింహ

జూరాలకు మళ్లీ పెరిగిన వరద


18 క్రస్టు గేట్ల ద్వారా దిగువకు దిగువకు విడుదలవుతున్న వరద

ధరూరు/ రాజోళి/ ఆత్మకూర్: ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో భారీగా పెరిగింది. గురువారం రాత్రి వరకు ప్రాజెక్టుకు 80 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. శుక్రవారం రాత్రి వరకు 1.45 లక్షల క్యూసెక్కులకు పెరిగినట్లు పీజేపీ అధికారులు తెలిపారు. దీంతో ప్రాజెక్టు 18 క్రస్టు గేట్లను ఎత్తి 1,26,954 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే విద్యుదుత్పత్తి నిమిత్తం 34,590 క్యూసెక్కులు వదలగా 47 క్యూసెక్కులు ఆవిరైంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8.869 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

సుంకేసులకు 31 వేల క్యూసెక్కులు

సుంకేసుల డ్యాంకు 31 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. 7 గేట్లను ఒక మీటర్ మేర ఎత్తి 27,937 క్యూసెక్కులను దిగువకు, కేసీ కెనాల్‌కు 1,394 క్యూసెక్కులు వదిలినట్లు జేఈ మహేంద్ర తెలిపారు.

వేగవంతంగా విద్యుదుత్పత్తి..

జూరాలకు ఎగువ నుంచి భారీ వరద నీరు వస్తుండటంతో జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి వేగవంతంగా కొనసాగుతుంది. ఈ మేరకు శుక్రవారం ఎగువలో 6 యూనిట్ల ద్వారా 234 మెగావాట్లు, దిగువలో 6 యూనిట్ల ద్వారా 240 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేపట్టినట్లు ఎస్ఈ శ్రీధర్ తెలిపారు.

శ్రీశైలంలో నాలుగు గేట్లు ఎత్తివేత

దోమలపెంట: శ్రీశైలం ఆనకట్ట వద్ద శుక్రవారం నాలుగు గేట్లు పైకెత్తి స్పిల్‌వే ద్వారా సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల ఆనకట్ట స్పిల్‌వే ద్వారా 1,13,920 క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి చేస్తూ 34,590 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 12,621 క్యూసెక్కులు, హంద్రీ నుంచి 250 క్యూసెక్కులు మొత్తం 1,61,381 క్యూసెక్కుల నీటిని శ్రీశైలం జలాశయానికి విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. శ్రీశైలంలో ఆనకట్ట నాలుగు గేట్లు ఒకొక్కటి పది అడుగుల మేర పైకెత్తి స్పిల్‌వే ద్వారా 80,232 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. మరోవైపు భూగర్భ కేంద్రంలో 16.892 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి చేస్తూ 35,315 క్యూసెక్కులు, ఏపీ జెన్‌కో పరిధిలోని కుడిగట్టు కేంద్రంలో 15.281 మి.యూనిట్ల విద్యుదుత్పత్తి చేస్తూ 30,885 క్యూసెక్కులు మొత్తం 66,242 క్యూసెక్కుల నీరు అదనంగా సాగర్‌కు విడుదలవుతున్నాయి. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 882.1 అడుగుల నీటిమట్టం వద్ద 199.2737 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇరవై నాలుగు గంటల వ్యవధిలో పోతిరెడ్డిపాడు ద్వారా 20,542, హెచ్ఎన్ఎస్ఎస్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2,638 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

సరళాసాగర్‌కు వరద తగ్గుముఖం

మదనాపురం: సరళాసాగర్ ప్రాజెక్టుకు శుక్రవారం వరద తగ్గుముఖం పట్టింది. దీంతో 1 వుడ్ సైఫన్, రెండు ప్రైమరీ సైఫన్ల ద్వారా 4400 క్యూసెక్కుల నీరు దిగువకు పారాయి. గురువారం ఎగువ నుంచి వరద ఉధృతి పెరగడంతో ఆటోమేటిక్ సైఫన్లు తెరుచుకున్న విషయం తెలిసిందే. ఇక శంకర సముద్రం ద్వార ఇన్‌ఫ్లో కొనసాగుతుంది. దీంతో రామన్‌పాడు ప్రాజెక్టు వద్ద ఒక గేటు ఎత్తి 8 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు.

అందుబాటులో లేని అర్చకులు

సస్పెన్షన్ నోటీసులు ఇంటి గోడలకు అంటించిన వైనం



అలంపూర్: ఇటీవల సస్పెన్షన్‌కు గురైన అర్చకులు.. నోటీసులు అందుకునేందుకు అందుబాటులో లేకపోవడంతో వారి ఇంటి గోడలకు నోటీసులు అంటించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. అలంపూర్ జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయాల్లో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు అర్చకులు ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్నారనే అంశంపై దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ వారిపై సస్పెన్షన్ వేటు వేశారు. అలాగే, ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఈఓను సైతం బదిలీ చేశారు. అయితే సస్పెండ్ అయిన అర్చకులు నోటీసులు తీసుకోవాలని తెలపగా.. వారు రాలేదని సమాచారం. శుక్రవారం కొత్త ఈఓ బాధ్యతలు స్వీకరించడానికి కంటే ముందే పాత ఈఓ.. ముగ్గురు అర్చకుల ఇళ్లకు సిబ్బందిని పంపించారు. అక్కడ అర్చకులు అందుబాటులో లేకపోవడంతో కమిషనర్ ఆదేశాల మేరకు వారి ఇంటి గోడలకు నోటీసులు అంటించి వచ్చినట్లు తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన జోగుళాంబ ఆలయ ఈఓ దీప్తి



అలంపూర్: జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయాల నూతన ఈఓగా దీప్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఈఓ ఇటీవల జమ్ములమ్మ, పరశురామస్వామి దేవస్థానానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో గంగాపురం ఆలయంలో విధులు నిర్వహిస్తున్న గ్రేడ్–1 అధికారి దీప్తిని నియమించారు.

సామాజిక క్రమశిక్షణతో ఉండాలి: డీఐజీ


జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న డీఐజీ చౌహాన్, ఎస్పీ జానకి

పాలమూరు: 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డీఐజీ కార్యాలయం ఎదుట జోగులాంబ గద్వాల జోన్–7 డీఐజీ ఎల్ఎస్ చౌహన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది డీఐజీకి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మంది త్యాగం వల్లే స్వాతంత్య్రం వచ్చిందని, ప్రతి పౌరుడు ఈ అంశాన్ని గుర్తించుకొని సామాజిక క్రమశిక్షణతో ఉండాలన్నారు. ప్రజాభద్రత కోసం పోలీసులు నిత్యం కృషి చేయాలని సూచించారు.

■ మహనీయుల త్యాగాలను గుర్తించుకొని దేశ పురోగతి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని ఎస్పీ డి.జానకి అన్నారు. ఎస్పీ కార్యాలయం ఎదుట, క్యాంపు కార్యాలయంలో ఆమె జెండా ఎగురవేశారు. ఏఎస్పీలు ఎన్‌బి రత్నం, సురేష్‌కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు, పాల్గొన్నారు.

జిల్లాకో పార్లమెంటు సెగ్మెంట్ ఏర్పాటు చేయాలి


సమావేశంలో పాల్గొన్న జేఏసీ నాయకులు

గండీడ్: జిల్లాకో పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పాటు చేయాలని డీసీసీబీ మాజీ చైర్మన్ రుద్రారెడ్డి, మాజీ ఎంపీపీ కొమిరె లక్ష్మయ్య, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఏపీ రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం నంచర్ల గేటు వద్ద గండీడ్, మహమ్మదాబాద్ ఉమ్మడి మండలాలకు చెందిన అన్ని పార్టీల నాయకులతో వికారాబాద్ సాధన జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి గండీడ్ మండలాన్ని మహబూబ్‌నగర్‌లో కలపడం ద్వారా అన్ని అవకాశాలు కోల్పోవడమే గాక తీవ్ర వివక్షకు గురవుతున్నామన్నారు. విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు కోల్పోయారన్నారు. అంతేగాక అసెంబ్లీ, పార్ల మెంటు నియోజకవర్గ పరిధిలో పరిగి, చేవెళ్ల ఉండగా.. జిల్లా మాత్రం మహబూబ్‌నగర్ ఉందని వారు పేర్కొన్నారు. ఓట్లు ఇక్కడ వేసి.. పనులు అక్కడ అనేసరికి ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయ అవకాశాలు కూడా లేకపోవడంతో రెండు మండలాలను ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. గత ఎన్నికల సమయంలో గండీడ్, మహమ్మదాబాద్ మండలాలను వికారాబాద్‌లో కలుపుతామని అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారని అన్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తమ గోడు పట్టించుకొని రెండు మండలాలను వికారాబాద్ జిల్లాలో కలపాలని కోరా రు. ఇందుకు అన్ని పార్టీల నాయకులు కలిసి రావాలన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు మండలాల్లోని గ్రామాలన్నీ ఒకే జిల్లా పరిధిలో ఉంటే ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, నాయకులు గిరమోని శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్, వెంకటయ్య, ఆశన్న, కుందేటి కిష్టయ్య, నర్సింహులు, బిక్షపతి, విజయ్‌కుమార్‌రెడ్డి, శంకర్ నాయక్, మల్కయ్య, గఫార్, దస్తయ్య ఉన్నారు.